# ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనివి

## ప్రభుత్వ పథకాల అమలులో పేద ఆర్యవైశ్యులకు ప్రాధాన్యత




### వేసవి తాపానికి చలివేంద్రాలు ఉపయుక్తం

### డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్, మార్చి 28 సిరి న్యూస్**

సామాజిక సేవలో ఆర్యవైశ్యుల సేవలు వెలకట్టలేనివని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం గజ్వేల్ ఆధ్వర్యంలో అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్ గుప్త మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, ఎఎంసి డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్త, మా%శీ%కాల శ్రీనివాస్ గుప్త, డాక్టర్ వహీద్ లతో కలిసి అంగడిపేట హనుమాన్ క్షేత్రం వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి కాలంలో చలివేంద్రాలు, అమావాస్య అన్న దానం, అంబలి పంపిణీ తదితర నిర్వహిస్తున్న వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు అభినందనీయులని ప్రశంసించారు. సేవా కార్యక్ర మాలు మరింత విస్తృతం చేయాలని, ఇందుకు నావంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఆర్యవైశ్యులు సంపాదించడమే కాకుండా పరోపకారం చేయడం వారికే సాధ్యపడుతుందన్నారు. ముఖ్యంగా గజ్వేల్ ఆర్యవైశ్యులు సామాజిక సేవలో కాకుండా రాజకీయాల్లో మరింత రాణించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాల అమలులో పేద ఆర్యవైశ్యులకు తప్పకుండా ప్రాధాన్యత ఉం టుందని చెప్పారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య



గుప్త, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ది నవీన్ గుప్త, నాచగిరి ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ సత్యనారాయణ గుప్త, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య గుప్త, అయ్యప్ప ఆలయ కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ గుప్త, కిరాణా వర్తక సంఘం అధ్యక్షులు సిద్ది బిక్షపతి గుప్త, ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి సంతోష్ గుప్త, వేద పండితులు రాజ శేఖర్ శర్మ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, కాంగ్రెస్ నేతలు సమీర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘ బాధ్యులు కొమురవెల్లి శంకరయ్య గుప్త, కైలాస ప్రభాకర్, గంగిశెట్టి గిరిధర్, నేతి శ్రీనివాస్ గుప్త, అత్తెల్లి శ్రీనివాస్ గుప్త, గౌరీ శంకర్, గంగిశెట్టి వెంకటేశం గుప్త, ఉమేష్ గుప్త, కైలాస ప్రశాంత్ గుప్త, రాము, గంగాధర్, జగ్గయ్య గారి శ్రీహరి గుప్త, గంగ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఏ మెంబర్‌గా డా.సూర్యవర్మ

**సిద్ధిపేట, మార్చి 28 సిరి న్యూస్**



సిద్దిపేట జిల్లా ఆర్టీఏ రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబెర్‌గా సిద్దిపేట జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ సూర్య వర్మని బీసీ సంక్షేమం,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియమించి నియ మకా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కష్ట సమయంలో పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్య కర్తకి తగినప్రాముఖ్యత ఉంటుందని దానికీ సూర్య వర్మ ఉదాహరణ అని అన్నారు.సిద్దిపేట నియోజకవర్గంలో నామినేట్ పదవులలో బీసీ లకు అవకాశాన్ని కల్పిస్తూ నియోజకవర్గంలోని మొదటిగా డాక్టర్ సూర్య వర్మను నియమిస్తూ శుక్రవారం నియామక పత్రం అందజేసి నట్లు తెలిపారు. డాక్టర్ సూర్య వర్మ మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి వారికి సరైన సముచిత స్థానం కల్పిస్తున్నందుకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ధన్యవాదాలు తెలిపారు

## దుబ్బాకలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ

### హబ్సిపూర్-లచ్చపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణం కోసం సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్

### ఫలించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి

**దుబ్బాక, మార్చి 28 సిరి న్యూస్**



దుబ్బాక నియోజకవర్గంలో యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీని మంజూరి చేసి యువ తకుఅండగానిలవాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి సీఎం రేవంత్ రెడ్డిస్పందించారు..ము సానుకూ లంగా స్పందించిన సీఎం స్థల పరిశీలనకోసందుబ్బాకకు వెళా ల్సిందిగా సీఎం అధికారు లను ఆదేశించడం జరిగింది అని, అలాగే హబ్షీపూర్ నుండి లచ్చపేట్ వరకు డబుల్ రోడ్ వేయాలని కోరిన వెంటనే ముఖ్య మంత్రి స్పందించి రూ.35 కోట్ల రూపాయలతో హెచ్ఎమ్ మోడల్ లో రోడ్డును అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వటం జరిగింది అని అడిగిన వెంటనే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు కల్పించాలి

**సిద్ధిపేట, మార్చి 28 సిరి న్యూస్**

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలోతెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు ఇవ్వాలని కళాకారుల కోసం మాట్లాడినటువంటి. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి ,సిద్దిపేట మాజీ మంత్రి,స్థానిక ఎమ్మెల్యే హరీష్‌రావు, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి ,సిద్దిపేట ఉద్యమ నిరు ద్యోగ కళాకారుల. కమిటీ పక్షాన సిద్దిపేట జిల్లా ఉద్యమ నిరు ద్యోగ కళాకారుల కమిటీ అధ్యక్షులు పిన్నింటి దాసు. కార్య దర్శి. కుంచం శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాల నుండిఉద్యోగాల కోసం అలుపెరగని. పోరా టం చేస్తున్నా మాకు. తప్పకుండా ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చారు తప్పించి ఒక్కరు కూడా అసెంబ్లీలో మాట్లాడిన పాపన పోలేదన్నారు. కానీ, సిర్పూర్ ఎమ్మెల్యేపాల్వాయి, సిద్దిపేట మాజీ మంత్రి , స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర చాలా కీలకమైందని, తెలంగాణ ప్రజలను చైతన్య పరచడంలో కళాకారులు ముందు వరుసలో ఉన్నారని.. కచ్చితంగా కళాకా



రులకు న్యాయం చేయాలని, అసెంబ్లీలో చట్టసభల్లో మాట్లాడిన నాయకులకు సిద్దిపేట నిరుద్యోగ కళాకారుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వీళ్ళలాగా ప్రతి ఎమ్మెల్యే కళాకారుల కు న్యాయం చేయాలని మాట్లాడితే తప్పకుండా సిఎం దృష్టికి వెళుతుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో ఎర్రవెల్లి శ్రీనివాస్. భుజంగం, విధ మౌళి,. పి వెంక టయ్య, ఐలయ్య , రాజు, బిక్షపతి రమేష్ పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి : సాదుల పవన్ కుమార్

**సిద్ధిపేట, మార్చి 28 సిరి న్యూస్**



కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కోసం హర్షులు అందరూ దరఖాస్తు చేసుకోవాలని సిద్దిపేట్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ యువతకు రాజీవ్ వికాసం పథకం ద్వారా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కేటగిరి -1 కింద రూ.లక్ష వరకు రుణం అందించి 80% రాయితీ ఇస్తుందని, క్యాటగిరి - 2 కింద రూ.లక్ష నుంచి రూ2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70% రాయితీ కల్పిస్తుందని, కేటగిరి-3 కింద రూ.2 లక్షల నుండి రూ.3లక్షల వరకు రుణాలను అందజేసి 60% రాయితీ ఇవ్వనుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ 5 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఈ నెల నుంచి ఏప్రిల్ 5 వరకు రాష్ట్రం యువత ఈ పథకానికి దరఖాస్తు చేసుకొని ఉపాధి పొందాలని ఆయన కోరారు.